## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



**జడ్చర్ల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలకు మారుపేరు మదర్ థెరిస్సా అని ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు జెల్ల బాలమణి కొనియాడారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు జె. గోపాల్‌గౌడ్, గోనెల రాధాకృష్ణ, గంగాధర్, సురేష్, సరిత, భూమిక, నందిని, ఫరీదా పాల్గొన్నారు.

**అమరచింత,ఆగస్టు 26 ప్రభాతవార్త:** అమరచింత పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ప్రపంచ ఆదర్శమూర్తి భారత రత్న, నోబెల్ శాంతి అవార్డు గ్రహీత, సంఘసేవకురాలు మదర్‌థెరిసా జయంతిని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మెన్ సయ్యద్ కలాంపాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మదర్‌థెరిస్సా స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆమె ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని ఆమె ఎందరో అభాగ్యులకు సేవలందిస్తూ ప్రపంచ ఆదర్శమూర్తిగా నిలించిందన్నారు. ఆమె అందరికి ఆదర్శమూర్తి ఈ సందర్భంగా ఆమె సేవలను కీర్తిస్తూ పేదలకు అండగా ఉండాలని రోగుల పట్ల వివక్ష చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని మానవతా హృదయంతో అభాగ్యులకు సేవలందించడంలో ముండాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్యాం సుందర్, నవోదయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్యాంసను, సాయికుమార్, గౌస్, రంగన్న,తదితరులు పాల్గొన్నారు.



మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తిటౌన్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మానవతా మూర్తి మదర్‌థెరిస్సా 112వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ నిస్సహాయులకు నిరుపే దలకు ప్రేమామృతాన్ని పంచిన దైవదూత మానవతామూర్తి దయామయురాలు, పేద ప్రజలకు ఆత్మ బంధువు, ప్రజా సేవలో గొప్పదనాన్ని చాటిన మాతృమూర్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. మంచి మనసు మానవత్వం సేవ గొప్పతనాన్ని అందులో మాధుర్యాన్ని విశ్వవ్యాప్తంగా చేసిన విశ్వమాత అని అనాధలకు, అభాగ్యులకు, అనాథాశ్రమాలు, ధర్యశాలలు, రోగులకు ఆసుపత్రులను విద్యాలయాలను నిర్మించిన సన్యాసిని మదర్ థెరిస్సా అని అన్నారు. మదర్‌థెరిస్సా మన పాలిట దేవతామూర్తి తరతరాలకు ప్రేమను నింపిన ప్రేమ మూర్తి యుగానికి స్ఫూర్తి ప్రధాత విశ్వమాత గా ఎదిగిన తల్లి నోబెల్ బహుమతి పొంది రామన్ మెగసెసే అవార్డు పొంది పద్మశ్రీ గా వికసించి భారతరత్న గా వెలిగిన మహోన్నత మానవతామూర్తి మదర్‌థెరిస్సా అని అన్నారు. సమతా మమతల మానవతావాది అనాధలకు కడుపు నింపిన అమ్మ పుట్టిన ప్రతి మనిషికి మాతృమూర్తి ఒకరే ఉంటారు కానీ ప్రపంచంలోని అందరికి మాతృమూర్తి గా ప్రసిద్ధి చెందిన ఘనత మదర్‌థెరిస్సాకు దక్కుతుంది అందుకే మదర్‌థెరిస్సా దక్కిందన్నారు.మంచి పనికి మించిన పూజ లేదు మానవత్వానికి మించిన సంపద లేదు, మనిషికి మరణం ఉంటుంది కానీ మంచితనానికి మరణం ఉండదని ప్రతి వాళ్లు గొప్ప సేవలు చేయకపోవచ్చు కానీ చేసిన చిన్న సేవ గొప్పగా ఉండాలన్నారు. మనిషిని మనిషి గా గౌరవించు ఎదుటి వారికి సహాయం చేసే లక్షణాలను అలవర్చుకున్నప్పుడే మదర్ థెరిస్సా నిజమైన ఘనమైన నివాళి అర్పించిన వాళ్లమవుతాం కాబట్టి ప్రతి వ్యక్తి మదర్‌థెరిస్సా మనసూర్తిగా తీసుకొని ఎదగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహ శర్మ, కవి గాయకుడు విభూది ఈశ్వర్, వెంకటేష్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రమేషఖ పాల్గొన్నారు.



**ఖిల్లాఘనపురం,ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఖగమానవసేవయే-మాధవసేవ" అని నమ్మి తన జీవితాన్ని మొత్తం సేవకే అంకితం చేసిన మహనీయురాలు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, భారతరత్న మదర్ థెరిస్సా 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వాహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సామ్యానాయక్ మాట్లాడుతూ సేవ చేయడానికి సహాయం చేయడానికి కులం మతం ప్రాంతం అనేది ఏవీ అడ్డుకాదు అని నిరూపించిన సేవామూర్తి మదర్‌థెరిస్సా ని తెలిపారు. మదర్ థెరిసా చేసిన ప్రతీ సేవా కార్యక్రమాలు నేటి సమాజానికి ఆదర్శం అని కొనియాడారు కుష్టు, ఎయిడ్స్ రోదులను చేరదీసిన వారి నిత్యావసరాలు తీర్చడంలో తోడు నీడగా నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య, సుంకరి ఆంజనేయులు, గిరి, నీలి లక్ష్మయ్య, బోర్ మెకానిక్ భాస్కర్ రెడ్డి, డ్రైవర్లు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



**బిజినేపల్లి,ఆగస్టు26 ప్రభాతవార్త:** నిస్సహాయులకు నిరుపేదలకు ప్రేమ అమృతాన్నా పంచిన దైవదూత మానవతామూర్తి ధయామయురాలు పేద ప్రజలకు ఆత్మబంధువు ప్రజాసేవలో గోప్పతనాన్ని చాటిన మాతృమూర్తి,ఆన్నార్తులకు ఆమ్మ మదర్‌థెరిసా ఆని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ కోనియాడారు,శుక్రవారం మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో మదర్‌తెరిసా 112వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు ఆర్పించారు,ఆనంతరం ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ మంచి మనస్సు మాన వత్వం సేవ గోప్పతనాన్ని ఆందులో మాదుర్యన్ని విశ్వవ్యాప్తం చేసిన విశ్వమాత ఆనాదలకు ఆభా గ్యులకు ఆనాదాశ్రమాలు దర్మశాలలు రోగులకు ఆసుపత్రులను పేదలకు విధ్యాలయాలు నిర్మించిన సన్యాసిని మదర్‌థెరిస్సా ఆని గుర్తుచేశారు,మదర్‌థెరిస్సా మన పాలిట దేవతామూర్తి తరతరలకు ప్రేమను నింపిన ప్రేమ మూర్తి యుగానికి స్పూర్తిప్రదాత విశ్వమాతగా ఎదిగిన నోబెల్‌బహుమతి పోంది రామన్‌మెగసెసే ఆవార్డ్‌ను పోంది, పద్మశ్రీగా వికసించి భారతరత్నగా వెలిగిన మహెూన్నత మానవతామూర్తి మదర్‌తెరిస్సా ఆని ఆన్నారు, సమత మమతల మానవతవాది ఆనాధలకు కడుపు నింపిన ఆమ్మ పుట్టిన ప్రతి మనిషికి మాతృమూర్తి ఒకరే ఉంటారు ప్రపంచంలోని ఆందరికి మాతృ మూర్తిగా ప్రసిద్ది చెందిన ఘనత మదర్‌థెరిస్సాకే దక్కుతుందని ఆందుకే మధర్‌థెరిస్సా ఆనాదలకు కడుపు నింపిన ఆమ్మఆని కోనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు శ్రీధర్, ఉపాద్యయులు రత్నశేఖర్,మహమ్మద్ యాకుబ్ ఆలి, కురుమయ్య,రమాదేవి, ఊర్మిళ,ప్రకాష్‌రావు, తదితరులు పాల్గొనారు,



## భారీ వర్షాలతో రాకపోకలకు ఇబ్బందులు

**శ్రీరంగాపురం,ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ ప్రజలు వర్షాకాలంలో రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. చెరువు కట్టమీద రోడ్డు ఉండడం వల్ల అలుగు ద్వారా వారి గ్రామానికి వెళ్లవలసిన అవసరము ఉన్నది. కాబట్టి వర్షాకాలంలో అధిక వర్షాలు పడడం వల్ల రైతులు, పాఠశాల విద్యార్థులు ప్రయాణం చేయాలంటే నానా ఇబ్బందులు పడుతూ ఎన్నో సార్లు వాహనాలు కొట్టుకుపోవడం జరుగున్నాయి. కాబట్టి ఇకనైనా ప్రభుత్వం స్పందించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే బ్రిడ్జి నిర్మాణం చేసి గ్రామ ప్రజలను సురక్షిత ప్రయాణం కొనసాగేలా చూడాలని ఆ గ్రామ ప్రజలు మరియు సర్పంచ్ గొల్లవాల ఆంజనేయుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసా యశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని గ్రామ ప్రజలు విన్నవించుకోవడం జరిగింది.



ఇబ్బందుల్లో అలుగు దాటుతున్న గ్రామస్తులు

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** బీబీనగర్ గ్రామ పంచాయతీలో పాత్లావత్‌కెల్లి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బాల త్రిపుర సుందరి వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని బిజెపి పార్టీ నాయకుల చేత అందించడం జరిగింది. కార్యక్రమంలో మోహన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సేవ్యనాయక్, వెంకటేష్ నాయక్, కిషన్ నాయక్, భద్రునాయక్, రత్న నాయక్, పెంటయ్యనాయక్, పుల్యనాయక్ పాల్గొన్నారు.



# చిట్టెం నర్సిరెడ్డి సేవలు మరువలేనివి

**-ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**

**-ఘనంగా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి జయంతి**

**కృష్ణ,ఆగస్టు 26 ప్రభాతవార్త:** స్వర్గీయ, మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సి రెడ్డి సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తున్న కుమారుడు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. తండ్రి స ్వర్గీయ చిట్టెం నర్సి రెడ్డి 93వ జయంతి వేడుకలు పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేంద్రంలోని గుడెబల్లూరు గ్రామం టైరోడ్ చౌరస్తా దగ్గర ఉన్న విగ్రహానికి శుక్రవారం తనయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుమారుడు, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ మక్తల్ నియోజకవర్గం కోసం అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు కొనసాగుతానన్నారు. చిట్టెం అంటేనే మక్తల్ నియోజకవర్గ ప్రజల చుట్టం అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్‌చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్ పర్సన్ వనజమ్మ ఆంజనేయులుగౌడ్, డిసిసిబి ఛైర్మన్ చిట్యాల నిజాంపాషా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయప్పగౌడ్, ప్రధాన కార్యదర్శి మోనేష్, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్,జిల్లా సర్పంచ్‌ల సంఘంఉపాధ్యక్షులు, చేగుంట గ్రామ సర్పంచ్ వై. శివప్ప, టిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్, గజ్జి ఆంజనేయులు, సింగిల్ విండో ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ మాగనూరు మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, ఆనంపల్లి సర్పంచ్ రామకృష్ణ ధని, దేవేంద్రప్ప, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తనయుడు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

# కాలుష్య కారక కంపెనీలపై చర్య తీసుకోవాలి

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి**

**జడ్చర్ల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్‌లో కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం పోలేపల్లి సెజ్ ఏరియాలో నాయకులు పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మండల కన్వీనర్ తెలుగు సత్తయ్య, శంకర్‌లు మాట్లాడుతూ తమ పరిశీలనకు వచ్చిన అంశాలను వివరించారు. రాయపల్లి పోచమ్మ గడ్డతండా, పోలేపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామాలలో జల కాలుష్యం వల్ల పంటలు పాడువుతున్నాయని, త్రాగునీరు కలుషితమై పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు రోగాల బారిన పడి చనిపోతున్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జల కాలుష్యం వల్ల సరైన పంటలు రావడం లేదని రైతులు వాపోయినట్లు తెలిపారు. పోలేపల్లి సెజ్ ఫార్మా కంపెనీలైన అరబిందో, హెట్రో, హెవి ట్రోజన్, ఆన్‌మోల్, మైలాన్, కార్తికేయ, శిల్ప తదితర ఫార్మా కంపెనీల వల్ల ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఫార్మా కంపెనీలు కోట్లల్లో సంపాదిస్తూ వందల రూపాయలు కూడా గ్రామాలకు ఖర్చు పెట్టడం లేదని, స్థానికులను ఉద్యోగాల్లోకి తీసుకోవడం లేదని,నిరుద్యోగులైన యువతీ యువకులు ఉపాది కోసం కంపెనీ దగ్గరకు వెళ్తే వారి బయోడేటా తీసుకుని నెలల తరబడి కంపెనీల చుట్టు తిప్పుకుని ఖాళీలు లేవని చావు కబురు చల్లగా చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం వెదజల్లుతున్న పలు ఫార్మా కంపెనీలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రత్యేక బృందాన్ని పంపి ఫార్మా కంపెనీలపై చర్యలు చేపట్టాలని కాలుష్యాన్ని నివారించాలని కోరారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

# పీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపిపి

**గట్టు,ఆగస్టు 26 ప్రభాతవార్త:** గట్టు మండల పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన కుర్వ భీమన్న గత ఆరు నెలల కింద అనారోగ్యంతో కర్నూలులోని రమేష్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా అక్కడ ఖర్చుయిన మొత్తాన్ని గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 52 వేలు ప్రభుత్వం తరపున ఆర్థికసాయం రాగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గట్టు ఎంపిపి జె. విజయ్‌కుమార్ చేతుల మీదుగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వచ్చిన రూ.52 వేలు వారి గ్రామానికి వెళ్లి అందజేయడం జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులు ఎమ్మెల్యే సహకారంతో సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెరాసపార్టీ నాయకులు యు. దేవేందర్, శ్రీనివాసులు, ఎల్. బసిరెడ్డి, కె.నరసింహ, డి.బాజరి, కె.భీమేష్, నర్సింహులు,శివప్ప,నాగప్ప,బడేసాబ్,కేశవులు,భాస్కర్, పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

# శాంతియుతంగా వినాయక పండుగ జరుపుకోవాలి

**ఇటిక్యాల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను కులమతాలకతీతంగా జరుపుకుంటుండగా వినాయక చవితి మండల పరిధిలోని గ్రామాలలో శాంతియుతంగా జరుపుకోవాలని శుక్రవారం ఇటిక్యాల మండల ఎస్సై గోకారి నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గ్రామాల పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటిక్యాల మండల ఎస్సై గోకారి మాట్లాడుతూ వినాయక చవితిని కుల,మత బేధాలకు అతీతంగా ప్రజలు శాంతియు తమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. కాలుష్య నివారణ కొరకు మట్టి గణపతులు, విగ్రహాలను ఏర్పాటు చేసుకో వాలని తెలిపారు. మండపాలు ఎక్కడ నిర్వహిస్తున్నారన్నది పోలీస్ వారికి ముందే సమాచరం ఇవ్వాలని ఆయన సూచించారు. వినా యక విగ్రహాలు నిలవడానికి పోలీసు వారి అనుమతి తప్పనిసరిగా ఉండాలని, విగ్రహాలు నిలిపేచోట వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వినాయక విగ్రహాల నిర్వాహకులు తగిన బాధ్యతలు వహించాలన్నారు. వినాయక నిమజ్జనం వీలైనంత వరకు చీకటి పడక ముందే పూర్తి చేయాలని, మైక్ ఉపయోగించేవారు మైక్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని, విగ్రహాల వద్ద సౌండ్ బాక్సులను మాత్రమే ఉపయోగించాలని, మసీదుల దగ్గర నమాజ్ సమయంలో సౌండ్ లేకుండా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండపాల దగ్గర కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం రోజు గ్రామాలలోని వినాయక విగ్రహాలు ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామాల పెద్దలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సై గోకారి

# విద్యార్థి దశ నుంచే మానవీయ విలువలను అలవర్చుకోవాలి

**-సర్పంచ్ కోనేటి తిరుపతయ్య**

**లింగాల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే మానవీయ విలువలను అలవర్చుకోవాలని సర్పంచ్ కోనేటి తిరుపతయ్య అన్నారు. మానవీయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 60 వేల రూపాయల వ్యయంతో ఫర్నీచర్, క్రీడా సామాగ్రిని శుక్రవారం వితరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు మానవీయ కోణంతో ఆలోచించినప్పుడే పురోగతి సాధించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. సామాజిక బాధ్యతగా మానవీయ సేవలందిస్తూ నిరుపేదలకు అండగా నిలిచి, విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్న లింగాల వాస్తవ్యులైన మొగిలి మోహన్‌బాబు, ఐఆర్ఎస్ సతీమణి డా. దేవరకొండ శ్రావణి, మానవీయ చారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్‌గా ఉంటూ సేవలందించడం ఆదర్శణీయమని అన్నారు. ట్రస్టు సహకారంతో రజినిరెడ్డి, శశిలు పాఠశాలకు ఫర్నీచర్, స్పోర్ట్స్ మెటీరియల్‌ను బహూకరించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శేఖర్, జెసిబి శ్రీనివాసులు,అరుణ్, పరమేశ్వర్, నాగరాజు,అంజి పాల్గొన్నారు.



హైస్కూల్‌కు ఫర్నీచర్‌ను అందజేస్తున్న దృశ్యం

## కేంద్రీయ విద్యాలయం నిర్మించాలి

**అచ్చంపేట అర్బన్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని ప్రగతి కళాశాలలో విద్యార్థులతో సమావేశమైన యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లాకు మంజూరు చేసిన కేంద్రీయ విద్యాలయం అచ్చంపేటలో నిర్మించాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఖచ్చితంగా అచ్చంపేటలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలన్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కేంద్రీయ విద్యాలయాన్ని అచ్చంపేటకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు కేంద్రం చేత కేంద్రీయ విద్యాలయం వచ్చే విధంగా కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు రాములుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువసేన ఉమ్మడి పాలమూరు అధ్యక్షులు వినోద్‌కుమార్, యువసేన రాష్ట్ర కార్యసమితిసభ్యులు జంపుల సాయి, విద్యార్థి సేన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల మారుతి, విద్యార్థి సేన ఉమ్మడి పాలమూరు జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ల విష్ణు, విద్యార్థులు ఉన్నారు.



## నాగర్‌కర్నూల్ జిల్లా ప్రసిద్ధ కావ్యాలు - సదస్సు

**నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నాగర్‌కర్నూల్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 28 ఆదివారం ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు జిల్లా కేంద్రంలో పిఏసిఎస్ సింగిల్ విండో కార్యాలయం సమావేశం హాలులో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రసిద్ధ కావ్యాలపై సదస్సు జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, గౌరవాధ్యక్షులు కందికొండ మోహన్, ముచ్చర్ల దినకర్ వెంకట్ పవార్, బాలీశ్వర్ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రజాకవి, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, మంత్రి శ్రీదేవి అధ్యక్షులు రాష్ట్ర అధికార భాషా సంఘం,విశిష్ట అతిథిగా బండారు శ్రీనివాస్‌రెడ్డి సింగిల్ విండో సహకార సంఘం అధ్యక్షులు హాజరవుతున్నారని తెలిపారు. ఒకరోజు జరిగే ఈ సదస్సులో ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. శ్రీరంగనాథ రామాయణంపై సంబరాజు రవిప్రకాష్‌రావు, దుందుంబి కావ్యంపై పల్లెర్ల రామ్మోహన్ రావు, శ్రీశిరీసనగ గండికా మహత్యంపై పి. భాస్కరయోగి, శ్రీమత్రాపగిరి ఖండంపై యెన్నంరుక్మంగదరెడ్డి, రచకన్యకా పరిణయం వేదార్థం మధుసూదనశర్మలు ప్రసంగిస్తారు.అనంతరం కవిసమ్మేళనం నిర్వహించబడుతుంది. కల్వకోలు మద్దిలేటి, పి. వహీద్‌ఖాన్‌లు సభాధ్యక్షులుగా సభను నిర్వహిస్తారు.కవులు, కళాకారులువిద్యార్థులు,మేధావులు, సాహిత్య అభిమానులుహాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సేవాసమితి

**-రూ. 4 లక్షల 10 వేల ఆర్థిక సాయం అందజేత**



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**తెల్కపల్లి,ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మధుసూదన్‌రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెడ్డి సేవాసమితి అధ్యక్షులు కమిటి సభ్యులు పరామర్శించి బాధిత కుటుంబానికి 4 లక్షల 10 వేల రూపాయలు అందజేసినట్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల చదువులకు ఈ డబ్బును ఉపయోగించాలని భవిష్యత్తులోనూ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో కుటుంబానికి అండగా ఉండి ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన రెడ్డి సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రెడ్డి సేవాసమితి సభ్యులు రాజేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ గౌరవాధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు డి.లింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం నుండి యాదగిరిరెడ్డి, కృష్ణారెడ్డి అచ్చంపేట నుండి, నరెందర్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి తెల్కపల్లి నుండి లక్ష్మారెడ్డి, వి.రాజమహేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కె.యాదవ్‌రెడ్డి, మామిడాల భగవాన్, మామిడాల ఇంద్రసేనారెడ్డి, మామిడాల తిరుపతిరెడ్డి, కడుకుంట్ల అచ్యుతారెడ్డి, సందీప్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, జిల్లా మండల రెడ్డి సేవా సమితి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**నడిగడ్డ,ఆగస్టు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అభ్యర్థులు ఎస్సీ స్టడీ సర్కిల్ హైదరాబాద్‌లో నిర్వహించనున్న యూపిఎస్సీ, సిఎస్ఎటి 2023, ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ నిమిత్తం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ వెల్ఫేర్ అధికారి శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. టిఎస్ స్టడీ సర్కిల్.ఇన్‌లో పూర్తి వివరాలతో ఈనెల 24 నుండి వచ్చేనెల 7 వరకు దరఖాస్తు చేసుకోవాలని టిఎస్ఎస్‌సి స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆదేశానుసారం శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని 18వ వార్డులో దామోదర్‌రెడ్డి ఆసుపత్రి ముందులోని రోడ్డులో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం శుక్రవారం పరిశీలించారు. అనంతరం రోడ్డు కాంట్రాక్టర్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లతో మాట్లాడుతూ నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాంచందర్‌సింగ్, ఖలీల్, మౌలానా, అజహర్, తిరుపతయ్య, మన్మదచారి, అవేజ్, సలీం, ఆనంద్, దాసు, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నిధులచే సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కల్వకుర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో శ్రీరాంనగర్‌లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.రుకు న్నిద్దిన్, మాజీ ఎంపీటీసీ గోరటి శ్రీనివాసులు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధులచే సీసీ రోడ్డు పనులను చేపడుతున్నామని, గ్రామాలాభివృద్ధి కేవలం టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భానుచందర్, నాయకులు తాళ్ల సురేష్, చంద్రయ్య, రహీమొద్దిన్, రాజు, రేనయ్య, శ్రీను, శివ, శ్రీశైలం, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## రూ. 2లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర తండ్రి రాఘవేంద్రకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2 లక్షల ఎల్ఓసిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## నీట మునిగిన వేరుశనగ

*ప్రభుత్వం ఆర్థిక చేయూత ఇవ్వాలని ఎదురుచూపు*

**శ్రీరంగాపురం,ఆగస్టు26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బి.అనిల్ కుమార్ తండ్రి కృష్ణయ్య అనే వ్యక్తి సర్వే నెంబర్ 227 ఆ2, 228 అ2 గల సర్వే నెంబర్‌లు గల వేరుశనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన భారీ వర్షానికి వేసిన పంట విత్తనాలు మొత్తం పూర్తి స్థాయిలో కొట్టుకుపోయి పంట నష్టం జరిగింది. ఆ రైతుకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించాలని ఉన్నత అధికారులు నష్టపోయిన రైతు యొక్క పొలాన్ని సందర్శించి ప్రభుత్వం నుండి వారికి నష్టపరిహారం అందించే విధంగా అగ్రికల్చర్ అధికారులు, తహసిల్దార్ పంట నష్ట తీవ్రత గురించి తనకు ఆర్థిక సహాయం అందిచగలరని రైతు అనిల్ కుమార్ అధికారులను వేడుకున్నాడు.



కొట్టుకుపోయిన పంటను పరిశీలిస్తున్న రైతన్న

# ప్రజలందరికి చట్టాలపై అవగాహన కల్పించాలి

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** చట్టం అంటే మన హక్కులను మనం కాపాడుకుంటూనే, ఎదుటివారి హక్కులకు భంగం కల్పించకుండా ఉండడమే చట్టం అని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. ఈనెల 24న25, 26వ తేదీల్లో గ్రామీణ ప్రాంత ప్రజలందరికి చట్టాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ మండలం పెద్దముద్దునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల, జిల్లా లీగల్ సెల్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ డిస్ట్రిక్ ప్రిన్సిపల్ జడ్జి డి.రాజేష్‌బాబు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో గత మూడు రోజుల నుండి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టంలో ప్రతి ఒక్కరికి హక్కులుంటాయని తమ హక్కులను సాధించుకుంటూనే ఇతరుల హక్కులను హరించకుండా ఉండడమే చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించకుండా తల్లి దండ్రుల ప్రాథమిక హక్కులకు భంగం కల్పించే కొడుకులు శిక్షార్హులవుతారన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించకుండా తల్లిదండ్రుల ప్రాథమిక హక్కులకు భంగం కల్పించే కొడుకులు శిక్షార్హులన్నారు. ఇతరుల నుండి భూములు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా చట్ట పరిధిలో అంశాలను భూములను కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీని వసూలు చేస్తే వడ్డీల నుండి రక్షణ పొందేందుకు చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకుని, అధిక వడ్డీల నుండి రక్షణ పొందడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. భారత ప్రభుత్వం అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయసు వచ్చిన తరువాతనే పెళ్లిళ్ల చేయాలని చట్టం చేసిందని, అతిక్రమించి బాల్య వివాహాలు జరిపించే తల్లిదండ్రులపై చట్ట ప్రకారం శిక్షలు ఉంటాయన్నారు. మహిళల సంరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని ఎవరు కూడా మహిళల చట్టాలని హరిస్తే శిక్షార్హులవుతారన్నారు. రైతులు విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. వాటివల్ల మోసపోతే నష్టపరిహారాన్ని పొందవచ్చున్నారు. అంతకు


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్‌బాబు

ముందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. స్వరూప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తిసింహ హాజరైన ప్రజలకు ప్రాథమిక చట్టాలు, హక్కులు, ప్రతి ఒక్కరు ఎలా చట్టాలను వినియోగించుకోవాలో వివరించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. స్వరూప, అడిషనల్ జూనియన్ జడ్జి కీర్తిసింహ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్త, ప్రభుత్వ న్యాయవాది శ్యాంప్రసాద్, ఎజిపి రామచంద్రయ్య, న్యాయవాదులు తిరుపతయ్య, రాంబాబు, సత్యనారాయణ, జడ్పీటిసి శ్రీశైలం, గ్రామసర్పంచ్ స్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంటల నమోదు చేసుకోవాలి

**మల్దకల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** వ్యవసాయఅధికారి గోవింద్ నాయక్ శుక్రవారం అకస్మాత్తుగా పంటల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రతి పంటను నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా పిఎం కిసాన్ పొందిన రైతులందరు 12 విడత పొందాలంటే ఈకెవైసి చేయించుకుని రైతులందరు మీకు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రంలో ఇకెవైసి ఈ నెల 31వ తేదీలోగా చేయించుకోవాలని తెలిపారు. ఇకెవైసి సమాచారం కొరకు వ్యవసాయ శాఖను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి హెచ్ సుజాత, రైతులు పాల్గొన్నారు.


పంటల నమోదును పరిశీలిస్తున్న దృశ్యం

## పల్లె పల్లెకు బిసి ఐక్యవేదిక

### -బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుగౌడ్

**నారాయణపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మాగనూరు మండలం, అడవి సత్యారం గ్రామంలో బిసి ఐక్యవేదిక గ్రామస్థాయి కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వెంకటయ్యగౌడ్, గౌరవ సలహాదారులుగా కుమ్మరి రాములప్ప, చాకలి మొగులప్ప, గ్రామ అధ్యక్షులు కుమ్మరి వీరేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి టెంట్ అంజప్ప ముదిరాజ్, గ్రామ కోశాధికారి నరసింహులుగౌడ్, గ్రామ ఉపాధ్యక్షులుగా విష్ణు వర్ధన్ ముదిరాజ్, గ్రామ ఉపాధ్యక్షులు జె. సురేష్, గ్రామ కార్యదర్శులుగా జి. అంజప్ప, ఎర్ర నరసింహులు, మోనప్పగౌడ్, గ్రామ కార్యవర్గ సభ్యులుగా జి. నరసింహులు ముదిరాజ్, పెద్ద చాంద్‌పాష, సలీం, బలిజ శివశరణప్ప తదితరులతో బిసి ఐక్యవేదిక గ్రామ పూర్తిస్థాయి కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటిని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులుగౌడ్ మాట్లాడుతూ నూతన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి తిమ్మప్ప ముదిరాజ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కె. రాజు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్, నారాయణపేట జిల్లా యువత అధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్, మండల నాయకులు బాలప్ప, మారెప్ప, తదితర బిసి ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.


బిసి ఐక్యవేదిక గ్రామస్థాయి కమిటీకి ధృవీకరణ పత్రం అందజేస్తున్న దృశ్యం

## సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**నాగర్‌కర్నూల్ రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం అశ్లేష నక్షత్ర యుక్తంగా మహిళలచే సామూహిక వర లక్ష్మి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్‌కుమార్ తెలిపారు. శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ కమిటి వారిచే ఉచితంగా నిర్వ హించిన సామూహిక వ్రతాలలో పెద్ద సంఖ్యలో మహిళలు వరలక్ష్మి వ్రతాలు నిర్వ హించారు. వరలక్ష్మి వ్రత కథ విధానాన్ని వేద మ ంత్ర చరణాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని శ్రావణమాసంలో కొలవడంతో విశేష ఐశ్వర్యాలు సిద్ది స్తాయని వరలక్ష్మి వ్రతకథ విధానంలో సంపూర్తిగా భక్తులకు వివరించారు. అనం తరం సామూహిక కుంకుమార్చన, ఆలయ ఆవరణలో మహిళలచే నిర్వహించారు. సౌభాగ్యం, ఐశ్వర్యం సిద్దిస్తాయని అన్నారు. అనంతరం భక్తులకు అమ్మవారికి నివేదించిన తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వేదమంత్రోచ్చరణాల మధ్య వేద ఆశీర్వచనం, భక్తులకు ఆలయ కమిటి వారిచే నిర్వ హించిన సామూహిక భోజన పంపిణీ భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీలను భర్తీ చేయాలి

**అడ్డాకుల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలలో టీచింగ్, నాన్ టీచింగ్ రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకుండా కాంట్రాక్టు అధ్యాపకులచేబోధన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షఫీ అహ్మద్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, పరుష రాములు, ఖాజామైనొద్దీన్, నవీన్‌చారి, నిరంజన్ గోరి, రమేష్, హన్మంతు, ప్రసాద్, ప్రేమ్‌కుమార్, కాంతయ్య యాదవ్ పాల్గొన్నారు.



## నకిలీ మద్యం అమ్ముతున్న మద్యం దుకాణం సీజ్

**పెబ్బేరు, ఆగస్టు26 ప్రభాతవార్త:** గత 22వ తేదీన పెబ్బేరు పురపాలక కేంద్రంలోని రఘు వైన్స్‌పై ఎస్‌టిఎఫ్ బృందం హైదరాబాద్ వారు నకిలీ మద్యంపై తనిఖీలు నిర్వహించినట్లు కొత్తకోట ఎక్సైజ్ సీఐ ఓంకార్ తెలిపారు. అందులో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ నందుఎం/ఎస్‌రఘు వైన్స్.జి.సీరియల్ నెం.వనపర్తి029పై డైలుషన్ కేసు న(మద్యం కల్తీ) నమోదు చేసినందుకు, వనపర్తి జిల్లా మద్యనిషేధ అధికారి ఎమ్/ఎస్ రఘు వైన్స్ లైసెన్సు ను శుక్రవారం నాడు సస్పెన్షన్ చేసినందున జిల్లా మద్య నిషేధ అధికారి ఆదేశానుసారం ఎమ్/ఎస్ రఘు వైన్స్ క్లోజ్ చేసి సీజ్ వేయడం జరిగిందని సీఐ ఓంకార్ తెలిపారు.



## ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### ◆సొంత స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి: సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్

**అచ్చంపేట అర్బన్, ఆగస్టు26 ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో 2011 సంవత్సరంలో పట్టాలు ఇచ్చిన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీఓ పాండు నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ మాట్లాడారు. 2011వ సంవత్సరంలో సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా అర్హులైన పేదలకు 1142 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాలలే అవుట్లను చెడగొట్టి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం చేశారు. ఆ ఇండ్లను పట్టాలున్న పేదలకే ఇవ్వాలని 2018 సంవత్సరం నుంచి తహసిల్దార్, ఆర్డీఓలకు తెలుపుతున్నామని అయినా నేటికి స్పందిం చడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పేదలకు ఇచ్చిన


ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు తిరు పతమ్మ సాయిల్, అమ్మ కలమ్మ, మల్లమ్మ, శివమ్మ, అనూష, శివలీల, సుమతమ్మ, సాయికుమార్, చంద్రశేఖర్, తిరుపతయ్య, రాములు, నిరంజన్ పాల్గొన్నారు.

## 33వ రోజుకు చేరుకున్న విఆర్ఎల దీక్ష

**నడిగడ్డ, ఆగస్టు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ దగ్గర 33వ రోజు విఆర్ఎల నిరాహార దీక్ష కొనసాగుతుంది. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ డికె అరుణ ఆదేశానుసారం శుక్రవారం కలెక్టరేట్ దగ్గర మద్దతు తెలిపి నిరాహార దీక్షలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేస్కేల్ ఇస్తా మని, అర్హత గల విఆర్ఎలకు పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవ త్సరాల పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారన్నారు. హామీలను జిఓ రూపంలో ఇవ్వా లని డిమాండ్ చేశారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం బాగుపడిందే తప్ప ఏ ఒక్క కుటుంబం బాగుపడలేదన్నారు. తెలంగాణలో ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. పుట్టిన ప్రతి బిడ్డపై రూ.1,25,000ల అప్పు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1400ల మంది అమరులైతే, కెసిఆర్, కెసిఆర్ కుటుంబానికి చిటికెన వేలుదెబ్బ కూడా తగల లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులు నాలుగైదు వందల కోట్లు ఖర్చు చేస్తే 8 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ టి. రామాంజనేయులు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భారతి, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దేవదాసు, డబ్బిలేటి నరసింహ, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, బిజెపి నాయకులు పేపర్ నరసింహ, ఢిల్లీవాల క్రిష్ణ, అంజి పాల్గొన్నారు.


విఆర్ఎల దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

**అచ్చంపేట అర్బన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** నియంతృత్వ, కుటుంబ, అవినీతి పాలన విముక్తి కోసం చేపట్టిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ ప్రజాసంగ్రామ యాత్ర -3వ విడత ముగింపు సభను విజయవంతం చేయాలని బిజెవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ చందులాల్ చౌహాన్, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు శివచంద్రలు పిలుపునిచ్చారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన బిజెవైఎం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంగ్రామ యాత్ర సభను అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సభను విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు. వరంగల్‌లో జరిగే సభ దొర గడీలను బద్దలు కొట్టే సభగా మిగిలిపోతుందని తెలంగాణలోని ప్రతి యువకుడు జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని సభకు ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం పట్టణ అధ్యక్షులు శివచంద్ర, బిజెవైఎం నాయకులు శివాజీ, నరేష్, ఆంజనేయులు, శరత్‌చంద్ర, సైదా, అమర్, లక్ష్మణ్, విజయ్, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెవైఎం నాయకులు

## కొలిచిన వారికి కొంగుబంగారం శ్రీరంగనాయకస్వామి

### - నేడు వెంకటాయపల్లిలో రథోత్సవం

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కొలిచిన వారికి కొంగుబంగారమై విరాజిల్లుతుంది దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలోని శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం. వెంకటాయపల్లి గ్రామస్థులు స్వామివారిని తమ ఇలవేల్పు దైవంగా కొలుస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులతో పాలు పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో తరలివస్తారు. ఇంతటి విశిష్టత గల స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రతి ఏడాది గ్రామస్థులు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ గ్రామ ఊరగుట్టపై వెలసిన స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామి వారి ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని శనివారం అర్ధరాత్రి అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. దీనికి గాను స్వామి వారి రథానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. అలాగే దేవస్థానాన్ని కూడ వెల్లవేసి రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. రథోత్సవం రోజు స్వామి వారిని దేవస్థానం నుండి గ్రామంలోని రచ్చకట్ట వరకు సన్నాయి ,బ్యాండు వాయిద్యాలు, భక్తుల హరి నామశ్చరణలమద్య ఊరేగిస్తారు. అక్కడ స్వామి వారికి వేపచెట్టు కింద ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడే స్వామి వారి మహామంగళహారతిని దర్శ నార్థం ప్రజలకు చూయిస్తారు. అనంతరం అక్కడి నుండిమళ్ళీ స్వామి వారిని రథంపై దేవస్థానం వరకు తీసుకవస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ సక్కరి అంజనేయులు తెలిపారు. కావున ఈ ఉత్సవాలలో గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి పాత్రులు కావాలని సర్పంచ్ కోరారు.


దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో రంగనాయకస్వామి దేవస్థానం

**ఘనంగా పల్లకిసేవ:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో గురువారం రాత్రి శ్రీ రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి పల్లకిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దేవస్థానం నుండి గ్రామం వరకు శోభాయమానంగా పల్లకిలలో తీసుకవచ్చారు. స్వామి వారి పల్లకిసేవకు గ్రామస్థులు అడగడుగున ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్కరి అంజనేయులుతో పాటు గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**పెబ్బేరు, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి అన్నారు. శుక్రవారం పురపాలక కేంద్రంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశానుసారం పుబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయినాథ్ అధ్యక్షతన వాతావరణ మార్పుల వల్ల కలిగే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉంచేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే ను డ్రై డే గా భావించి పెబ్బేరు పట్టణ పరిధిలోని 1వ అంబేద్కర్‌నగర్ వార్డులో పర్యటించి ఇంటి పరిసరాల్లో ఉండే చెత్తను వనపర్తి రోడ్ పక్కన ఉన్న చెత్తను తొలగించి ఇళ్ల మధ్య ఉన్న మురికి నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ


కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు గణేష్ బాబు, రాజశేఖర్ రెడ్డి, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేయడం అమానుషం: ఎమ్మెల్యే ఆల

### -ఎమ్మెల్సీ కవితను పరామర్శించిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేయడం అమానుషచర్య అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై భాజాపా కార్యకర్తలు దాడి చేశారని తెలుసుకొన్న ఎమ్మెల్యే ఆల శుక్రవారం హైద్రాబాద్‌కు వెళ్ళి ఆమె ఇంటి వద్దకు వెళ్ళి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అవివేక పనులకు పాల్పడటం తగదన్నారు. తమ ఉనికిని కోల్పోతున్నామన్న బాధతో ఇలాంటి పనులను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జరిగిన సంఘటనను కవితను అడిగిఎమ్మెల్యే పూర్తి వివరాలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు ఎమ్మెల్యే ఆల సంఘీభావం తెలిపారు.

## రేమొద్దులలో పర్యటించిన బీజేపీ నాయకులు



**పాన్‌గల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేమొద్దుల గ్రామంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి రేమొద్దుల గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన శంకర్ అనే వ్యక్తి పక్షవాతంతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయన శంకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో సుధాకర్ పాల్గొని పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. గ్రామాలలో బూత్ కమిటీలను పటిష్టపరిచి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సంఘనమోని అన్వేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ

**పాన్‌గల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని దావాజిపల్లి, దొండాయిపల్లి, చింతకుంట, మల్లాయిపల్లి, మహ్మదాపూర్, కేతేపల్లి, రేమొద్దుల తదితర గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు శనివారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి లబ్ధిదారులకు పెన్షన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే పర్యటన ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## క్షయ వ్యాధిపై వైద్య శిబిరం


క్షయ వ్యాధి పై అవగాహన వైద్య బృందం

**గోపాల్‌పేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం పొల్కెపాడు గ్రామంలో క్షయ వ్యాధి పై డా.క్లాన్‌మార్క్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 25 మంది అనుమానితులకు తెమడ శాంపిల్స్ సేకరించి జిల్లా ల్యాబ్ కు పంపినట్లు డా.మార్క్ తెలిపారు. రెండు వారాల పాటు దగ్గు జ్వరం రావడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించవచ్చునని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ కుమార్, ఏఎన్ఎమ్ లు సుమిత్ర, రమాదేవి, ఆశాకార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## హోంగార్డు విష్ణు అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి

**పాన్‌గల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన హోంగార్డు విష్ణు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ గురువారం మృతి చెందగా హోంగార్డు విష్ణు అంత్యక్రియలు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. విష్ణు అంతిమయాత్రలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు పోలీసులు, మిత్రులు, గ్రామస్తులు వందలాదిగా పాల్గొన్నారు. అంతకు ముందు విష్ణు మృతదేహానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర రూరల్, ఆగస్టు26 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్య కాపరమేశ్వరి దేవస్థాన ంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవకార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని అత్యంథ ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా కూడ పలు పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మ వారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, భక్తులు హరి నామశ్చరణల మద్యఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరి శంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు.


వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**ఘనంగా కుంకుచార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకు మార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల అధ్వర్యంలో లలితా సహస్రనామపారాయణం పూజాకార్యక్రమాన్నికూడ నిర్వహించారు. మహా మంగళ హారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటుస్థానిక ఆర్యవైశ్యులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**అడ్డాకుల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాలలో బోనాల పండు గను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకుని వీధలలో ఊరేగించి బొడ్రాయికి పూజలు నిర్వ హించారు. అనంతరం బోనం కుండలతో గ్రామం చివర కొలువుదీరిన గ్రామ దేవతల దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి బోనం కుండలలోని ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
### -గద్వాల జిల్లా ఎస్పీ జె.రంజన్ రతన్‌కుమార్

**గద్వాల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** అభ్యర్థులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రశాంతంగా ఉంటూ, తమపై పూర్తి నమ్మకంతో పరీక్ష వ్రాయడం వలన మంచి ఫలితాలు సాధిస్తారని జిల్లా ఎస్పీ జె. రంజన్ రతన కుమార్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్నత పోలీసు అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, వ్రాత పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసి ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. వ్రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మినహా 100 కి.మీ. లోపు పరిసరాల్లో ఎవరు ఉండరాదని, పరీక్షా కేంద్రంలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 32 పరీక్షా కేంద్రాలనుఏర్పాటు చేయడం జరిగిందని 11420 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## మెడికల్ కళాశాల భూ నిర్వాసితులు కలెక్టర్‌తో చర్చలకు హాజరు కావాలి

**నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** జిల్లా మెడికల్ కళాశాల భూ నిర్వాసితులతో చర్చించేందుకు ఈనెల 27న శనివారం మధ్యాహ్నం 3 గం.లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ, అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కేవలం నిర్వాసితులు మాత్రమే హాజరు కావాలన్నారు. భూ నిర్వాసితులు సకాలంలో హాజరై తమ అభిప్రాయాలను కలెక్టర్‌తో వెల్లడించాలని తెలిపారు.

## విధుల్లో చేరిన జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 26 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ఐపీఎస్ శుక్రవారం తిరిగి విధుల్లో చేరారు. గత ఫిబ్రవరిలో ప్రసూతి సెలవులపై వెళ్లిన జిల్లా ఎస్పీ అపూర్వరావు సులవులు ముగియడంతో శుక్రవారం విధుల్లో చేరారు. వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వ రావు సెలవులపై వెళ్లిన తర్వాత జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ జె.రంజన్‌రతన్ కుమార్ ఇంచార్జ్ ఎస్పీ బాధ్యతలు స్వీకరించారు

## సెప్టెంబరు 7న రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర

**దేవరకద్ర రూరల్,ఆగస్టు26 ప్రభాతవార్త:** సెప్టెంబరు 7న రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ నిరంకుశ పాలనకు,అధికధరలకు నిరసనగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ 3500 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర చేయనున్నట్లు మధుసూధన్‌రెడ్డి తెలిపారు. సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించడానికే ఈ జోడోయాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

## తుఫాన్-కారు ఢీ: పలువురికి గాయాలు



**వెల్దండ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తుఫాన్-కారు ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలైన సంఘటన పెద్దాపూర్ గ్రామ శివారులోని శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి అప్పలగిమలన్నతో పాటు మరో 9 మంది తుఫాన్‌లో శ్రీశైలం నుంచి గుల్బార్గకు ప్రయాణీస్తున్నారు. హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి వస్తున్న కారు పెద్దాపూర్ గ్రామ సమీపంలోకి రాగానే తుఫాన్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ఘటనలో తుఫాన్‌లో ప్రయాణీస్తున్న వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కల్వకుర్తిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**వెల్దండ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన గంగాధరి ప్రసన్నవాణి వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం వార్డు సభ్యులు గంగాధరి రమేష్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రసన్నవాణి జ్ఞాపకార్థం భర్త శ్రీనివాసులు అంబులెన్స్ ద్వారా చికిత్స సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్, రాజేష్, బన్ని, మహేష్, ప్రవీణ్, శివ, గణేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బోనాలు



**వెల్దండ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో శుక్రవారం భోనాల పండుగను గ్రామ సర్పంచ్ దార్లకుమార్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. డప్పు మేళాల మధ్య బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ పూలతో అలంకరించిన బోనం కుండలను మహిళలు, యువతలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రదిక్షణలు చేసి అమ్మవారికి నైవేధ్యాలను సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సాయం



**వెల్దండ, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చౌదరపల్లి గ్రామానికి చెందిన గొడుగు రామ చంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. రామచంద్రమ్మ మృతి చెందిన విష యాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి ఫౌండేషన్ సభ్యులు తీసుకెళ్లడంతో మానవతా ధృక్పథంతో అంత్యక్రియల నిమిత్తం ఆయన సమకూర్చిన రూ.5వేల పౌండేషన్ సభ్యులు మృతు రాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, ఫౌండేషన్ సభ్యులు శ్రీశైలం, జగన్, చంద్రశేఖర్ తోపాటు తదితరులు ఉన్నారు.

## మథర్ థెరిస్సా సేవలు ప్రశంసనీయం
### -క్లబ్ అధ్యక్షులు భైరి కరుణాకర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మథర్ థెరిస్సా సేవలు ప్రశంసనీయమని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భైరి కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో 111వ జయంతి వేడుకలను లయన్స్ కల్వకుర్తి డాక్టర్ శివరాం, వైద్య బృందంతో పాటు ఘనంగా నిర్వహించారు. 111వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో 111 మందికి పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మథర్ థెరిస్సా సేవా చేసే గుణాన్ని అలవర్చుకొని విశ్రాంతి లేకుండా పనిచేసినట్లు క్లబ్ అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కుడుముల భాస్కర్‌రెడ్డి,డాక్టర్ శివరాం,లయన్స్ సభ్యులు గందే రవికుమార్,నూనె శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, క్లబ్ పీఆర్ఓ పాషా, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన రావాలి

● వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల



ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ షర్మిల

**వీపనగండ్ల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన రావాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండలం మీదుగా ప్రజాప్రస్థానం మహాపాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర గోవర్ధనగిరి గ్రామం వరకు 1800 కిలోమీటర్లు కొనసాగినట్లు ఈ సందర్భంగా తెలిపారు. గోవర్ధనగిరి గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టినటువంటి పథకాలను ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం తూట్లు పొడిచిందని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆమె విమర్శించారు. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మళ్లీ రావాలంటే వైఎస్ తెలంగాణ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ప్రజలను కోరారు. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పేదలకు ఇండ్లు, విద్యార్థు లకు ఫీజు రియంబర్స్‌మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత, వృద్దాప్య పింఛన్లు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి అని ఆయన బిడ్డగా తనను ఆశీర్వదిస్తే పేదలకు రూ.3వేల వృద్దాప్య పింఛన్ లు తాము అధికారంలోకి వస్తే ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భం గా ఆమె ప్రకటించారు. అంతేకాక రాజశేఖర్ రెడ్డి పరిపాలన రాష్ట్రం లో ఏరకంగా గతంలో కొనసాగిందో ఆయన బాటలో ఆయన బిడ్డగా తాను చేస్తానని అన్నారు. మళ్లీ రాష్ట్రంలో వైఎస్ఆర్ పరిపాలన రావాలని దానికోసం మీ అందరి దీవెనలు కావాలని ఆమె కోరారు. ఆమె వెంట వైఎస్ఆర్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, షర్మిలమ్మ పీఆర్ఓ శ్రీనివాస్ రెడ్డితో పాటు వనపర్తి నియోజకవర్గం కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, నీలంరమేష్ తదితరులు పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకన్న ముందు గోవర్ధనగిరి గ్రామానికి చేరుకున్న పాదయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున హారతులతో స్వగతం పలుకుతూ రోడ్డు కు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ తమ పాదయాత్రను కొనసాగించారు.

# మహిళా సాధికారతపై కేరళలో శిక్షణ

● జాతీయ స్థాయి సెమినార్‌కు తెలంగాణ నుంచి చిన్నమందడి సర్పంచ్ విట్టా సూర్యచంద్రారెడ్డికి అవకాశం



శిక్షణ లో పాల్గొన్న సభ్యులతో చిన్నమందడి సర్పంచ్

**పెద్దమందడి,ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఖమహిళా సాధికారత' అనే అంశంపై జాతీయ గ్రామీణాభివృద్ది శాఖ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం లో నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్ కు తెలంగాణ రాష్ట్రం నుంచి వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం చిన్నమందడి గ్రామ సర్పంచ్ సూర్యచంద్రారెడ్డి హాజరైనట్లు ఆయన శుక్రవారం వెల్ల డించారు. ఈనెల 25,26వ తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రిసూర్‌లో కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ లో నిర్వహించిన సెమినార్‌కు దేశ వ్యా ప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 30 మంది సర్పంచులు హాజరు కాగా తెలంగాణ న్నుఇ చిన్నమందడి గ్రామ పంచాయితీకి అవకాశం రావడం సంతోషకరమన్నారు. మహిళలను ఆర్థికంగాబలోపేతం చేయడం,జీవనోపాదులు మెరుగు పర్చేందుకు,ఆరోగ్యంగా, విద్యాపరంగా మెరుగు పర్చేం దుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.గ్రామ పంచాయితీలో 100 ఎకరాలకు పైగా కూరగాయలు పండిస్తున్నట్లు తెలిపారు. మహిళా రైతులను ప్రోత్సహిస్తూ పండించిన కూరగాయలు మార్కెటింగ్ చేసేందుకు సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. సెమినార్‌లో మహిళా సాధికారతకు తీసుకుంటున్న చర్యలపై వివరించినట్లు తెలిపారు. కేరళలోని వివిధగ్రామ పంచాయితీలను సందర్శించి అభివృద్ధిని పరిశీలించడంజరిగిందని వెల్లడించారు. భవిష్యత్‌లోనూ చిన్నమందడి గ్రామ పంచాయితీని అభివృద్ధిని పరిశీలిం చడం జరిగిందని వెల్లడించారు. భవిష్యత్‌లోనూచిన్నమందడి గ్రామ పంచాయితీ అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

# రాఘవేందర్‌రెడ్డికి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు



పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, ఆగస్టు26, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గ్రామాల్లో, తాండాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. వెల్దండ మండల పరిధిలోని పోచమ్మగడ్డ తాండలో శుక్రవారం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. పోచమ్మగడ్డ తాండ గిరిజనులు మేళతాళాలు, పలికి రాఘవేందర్‌రెడ్డికి వీరతిలకం దిద్ది మంగళహారతి ఇచ్చి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలలో వాటర్ ఫిల్టర్, బెంచీల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ వరలక్ష్మిపంతులానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర గిరిజనాభివృద్ధే తన లక్ష్యమని, గ్రామాల్లో విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు తాండలో సీసీ రహదారి నిర్మాణ పనులకు రూ.5లక్షలు, పోచమ్మ ఆలయానికి రూ.2లక్షలు, కమ్యూనిటీ హాల్ భవనానికి నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పనులు కూడా త్వరితగతిన ప్రారంభించాలని సర్పంచ్‌కు సూచించారు. నగరగడ్డ తాండ సర్పంచ్ దశరథ్‌నాయక్ కుమార్తె గత రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో చౌదర్‌పల్లి ఎంపీటీసీ మూడావత్ మోతిలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, విమల్, బాలు, ఉప సర్పంచ్ లక్ష్మి, వెంకట్‌రాం,జయరాం, కీమ్యానాయక్, గోపాల్, గోవర్ధన్, రాజు, మహిపాల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## గంగామాతకు జలాభిషేకం



కృష్ణా జలాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఆగస్టు 26 ప్రభాతవార్త:** శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని చిన్నచింతకుంట మండల కేంద్రంలోని గంగామాతకు జలాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి అఖండ భజనలతో పవిత్ర కృష్ణా జలాలను జూరాల దగ్గర ప్రత్యేక పూజలతో జలాలను సరస్వతి మాత ఆలయం దగ్గర పూజల అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున డప్పు చప్పుల మధ్య బాణాసంచా పేలుళ్లతో భజన సంకీర్తనల మేళ తాళాలతో జలాలను శిరసున మోస్తూ అమ్మవారి ఆలయానికి మహిళలు మంగళహారతులతో చేరుకుని అమ్మవారిని కృష్ణా జలాలతో అంగరంగ వైభవంగా అభిషేకించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బోనాల వేడుకల్లో జడ్పీ వైస్ చైర్మన్



**జడ్చర్ల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** జడ్చర్ల సమీపంలో గల బోయలకుంట ఎల్లమ్మ దేవత బోనాల వేడుకల్లో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య పాల్గొన్నారు. ప్రజలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, ఆచారాలను మరిచిపోవద్దని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ దేవతలను ఎక్కువ గ్రామాలలో పూజిచండం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనాయకుడుబాదిమి ధ్రువ,తూర్పాటి యాదయ్య పాల్గొన్నారు.

## పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటి సీఈఓ

**ఇటిక్యాల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న పాత ఎర్రవల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల అందులో నిర్వహిస్తున్న అంగన్‌వాడి కేంద్రాన్ని జోగులాంబ గద్వాలజిల్లా పరిషత్ డిప్యూటి సీఈఓ ముషాయిదాబేగం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థులకు వివరించారు. అలాగే అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని పిల్లలపై కేం ద్రంలో దృష్టి పెట్టి బాగా చూసుకోవాలని, పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్‌వాడి టీచర్ సుజాత, ఆశ కార్యకర్త సుగుణ తదితరులు ఉన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా అబ్దుల్‌హక్ నియామకం



**మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు26 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్‌హక్ నియమితులయ్యారు. గతంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా పని చేసిన బోయపల్లి గ్రామానికి చెందిన ఆయ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి శుక్రవారం నియామక పత్రాలు జారీ చేశారు. ఈ సందర్భంగా హక్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జూలూరి రమేష్‌బాబుకు ఘన సన్మానం

**కల్వకుర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబును శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జూలూరి రమేష్‌బాబు నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను జూలూరి రమేష్‌బాబుకు వివరించారు. అదే విధంగా లయన్స్‌క్లబ్ కల్వకుర్తి చార్టర్ అధ్యక్షులుగా ఎన్నికైన కలిమిచెర్ల రమేష్‌ను కూడా శాలువాలతో ఘనంగా సన్మానించి లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వాసవీక్లబ్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టామని, లయన్స్‌క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గుబ్బకిషన్, కంది, ప్రవీణ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



జూలూరి రమేష్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

## భరోసా లేని ఆర్‌టిసి ప్రయాణం!



పాలెంలో రోడ్డుపైన చెడిపోయిన ఆర్‌టిసి బస్సు

**బిజినేపల్లి,ఆగస్టు26 ప్రభాతవార్త:** ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించండి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరండనే ప్రకటనలు బస్సులలో ప్రకటనలకే పరిమితమవుతున్నాయి,కాని ప్రయాణికులకు మాత్రం ఆనుకున్న స్థాయిలో ఉపయోగపడటం లేదు, ఒకప్పుడు ఆర్‌టిసి బస్సులో ప్రయాణం ఆంటే ఏంతో ఆసక్తి చుపేవారు,ప్రైవేట్ వాహణలలో ప్రయానిస్తే ప్రమాదాలు సంభవిస్తాయని ఆర్‌టిసి బస్సులో ప్రయానించేవారు కాని చాల సంవత్సరాలుగా ఆర్‌టిసికి కోత్త బస్సులు రాక పోవదంతో ఉన్న కోద్ది పాటి బస్సులలోనే పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోని తిరగడంతో బస్సులు చెడపోయి రోడ్లపైన మొరాయిస్తున్నాయని కోందరు ప్రయాణికులు ఆంటున్నారు,ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తే గమ్యస్థానాలకు చేరుతామొ లేదో ఆని బస్సు ఎక్కలంటే బయపడే పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు వాపోయారు,బస్సులు రోడ్లపైన చెడిపోవడం వలన ఉద్యోగాలకు,పాఠశాలలకు వేళ్ళే విద్యార్థులు ఏంతో ఇబ్బందులు పడుతున్నారని ఆన్నారు,ఇప్పటికైన ఆర్‌టసి ఆధికారులు స్పందించి ప్రయానికులకు ఇబ్బందులు కలగకుండ నాన్యమైన బస్సులను రోడ్లపైన తిరిగేవిదంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు,

## మురుగు నీటిని తొలిగించండి

**బిజినేపల్లి,ఆగస్టు26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 40 లక్షలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన డ్రైనేజి నుండి మురుగు నీరు ఇండ్ల మద్యలోకి వస్తుందని వేంటనే మురుగు నీరు తియించాలని బిజినేపల్లి యంపిటిసి శీర్ణం భాలస్వామి కోరారు, శుక్రవారం పంచాయితి కార్యదర్శి యాదయ్యను డ్రైనేజి వద్దకు తీసుకుపోయి సమస్యను వివరించారు,రాంరెడ్డి కాలనీలోకి మురుగు నీరు ప్రవహిస్తుందని దీని వలన ప్రజలు దోమల బారిన పడుతు రోగాల పాలవుతున్నారని తెలిపారు,వేంటనే మురుగు నీటిని తోలిగించాలని లేకపోతే ప్రజలతో రోడ్డు ఎక్కాల్సి వస్తుందని హెచ్చరించారు,దీనికి స్పందించిన కార్యదర్శి యాదయ్యవేంటనే సమస్యను పరిష్కరిస్తామని హమిఇచ్చారు,

## ముగిసిన శ్రావణ మాస యజ్ఞాలు

**గద్వాల,ఆగస్టు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్‌లో శ్రావణమాస యజ్ఞ హోమాలు ఘనంగా నిర్వహించారు. గత నెలలో ప్రారంభమైన హోమాలు ఇంటింటా నిర్వహించి శుక్రవారం దయానంద విద్యా మందిర్‌లో కౌన్సిలర్లు, రజక జయశ్రీ దంపతులు, తొమ్మిదో వార్డు రాఘవేంద్ర కాలనీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ దంపతులు 26 వార్డు కౌన్సిలర్ కోరి లక్ష్మిదేవి దంపతుల ఆధ్వర్యంలో సామూహిక యజ్ఞాలు నిర్వహించారు. కార్యక్రమంలో 26 జంటలు సామూహికంగా భక్తి శ్రద్ధలతో యజ్ఞాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచారకురాలు రావికంటి జ్యోతిశ్రీ మాట్లాడారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

**మక్తల్,ఆగస్టు 26 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక ఉత్సవాలను మాగనూరు, ధన్వాడ మండలాల్లో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పోలీస్ అధికారులు కోరారు. శుక్రవారం మాగనూరు, ధన్వాడ పోలీస్ స్టేషన్లలో ఆయా మండలాల పోలీస్ అధికారులు ఉత్సవ కమిటి సభ్యులతో యువజన సంఘాల నాయకులకు శాంతి సమావేశం నిర్వహించారు. కుల మతాలకతీతంగా సామరస్య పద్ధతిలో గణేష్ ఉత్సవాలు నిర్వహించి శాంతియుత వాతావరణం నెలకొల్పేలా పోలీసులకు సహకరించాలని కోరారు. కాలుష్య నివారణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మంటపాలుఎక్కడెక్కడ నిర్వహిస్తు న్నారనేది ముందుగానే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సీతయ్య,రాంలాల్, ఎస్సై నరెందర్, ఎఎస్సై వెంకటేశ్వర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

## బుద్దారం దగ్గర మళ్లీ తెగిన కాలువ



తెగిపోయిన కల్వకుర్తి ఎత్తిపోతల డీ-5 కాలువ

**గోపాల్‌పేట,ఆగస్టు 26 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామ శివారులో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన డీ5 కాలువ తెగిపోయి దాదాపు 30 ఎకరాలలో నీరు చేరి వరి పంట నష్టం అయ్యింది. బుద్దారం శివారులో ఉన్న డీ5 కాలువ గత ఏడాది తెగిపోయి రైతులకు నష్టం సంబావించిందని ఆ కాలువనే ఈ ఏడాది వర్షాకాలంలో మళ్లీ తెగిపోయిందని రైతులు తెలిపారు. గత ఏడాది ఈ కాలువ తెగిపోవడంతో నాసి రకంగా మరమ్మత్తులు చేపట్టడం వల్లనే మళ్లీ తెగిపోయిందని దీంతో దాదాపు 30 ఎకరాల్లో వరి పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కాలువ తెగిపోకుండా సంబందిత అధికారులు కాలువ మరమ్మత్తులు నాణ్యవంతంగా పనులు చేపట్టాలని రైతులు తెలిపారు.